ఈనాడు
తూర్పుగోదావరి
మంగళవారం 3 ఏప్రిల్ 2018 16 పేజీలు

## ఉత్తమ స్టూడెంట్ ప్రాజెక్టుగా జేఎన్టీయూకే

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ జేఎన్టీయూకె 2016-17బ్యాచ్‌కు టీసీఎస్ సంస్థ అప్పగించిన 'అనాలసిస్ ఆఫ్ లాగ్ డేటా యూజింగ్ స్పార్క్ స్ట్రీమింగ్ ఇన్ స్కాలా' అంశం ఉత్తమ స్టూడెంట్ ప్రాజెక్టుగా ఎంపికైందని వర్సిటీ పీఆర్వో సీహెచ్.సాయిబాబు పేర్కొన్నారు. ప్రాజెక్టును సమర్థం నిర్వహించినందుకు హైదరాబాద్ టీసీఎస్ కార్యాలయంలో సోమవారం ఉత్తమ స్టూడెంట్ ప్రాజెక్టు అవార్డును అందజేశారు. ఈ ప్రాజెక్టును విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులు గుత్తా విజయకుమార్, రొంగల వెంకట సూర్యవివేక్, దందా చంద్రముఖి, మూర్తి ప్రియాంకలను టీసీఎస్ ఉపాధ్యక్షుడు, ప్రాంతీయ విభాగాధిపతి వి.రాజన్న బంగారు పతకం, నగదు పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్లేస్‌మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
16+4
మంగళవారం 3 ఏప్రిల్ 2018

## సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీలుగా ఆమోదం

**జేఎన్టీయూకే, ఏప్రిల్ 2:** పరిశీలకుల బృందం సిఫార్సుల మేరకు జె. శ్రీనివాస్, కేఆర్ శైలజ, ఎం. బాలాజీ సిద్ధాంత వ్యాసాలకు జేఎన్టీయూకే పీహెచ్‌డీలుగా ఆమోద ముద్ర లభించినట్లు వర్సిటీ పీఆర్వో ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు తెలిపారు. శ్రీనివాస్‌కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు ఎన్విరాన్‌మెంట్ స్టడీస్‌లోను, శైలజకు సీఎస్ఈ విభాగంలోను, బాలాజీకి మెకానికల్ విభాగంలోను లభించాయన్నారు. శ్రీనివాస్ ప్రస్తుతం కర్నూలు మైనింగ్ పరిశ్రమలోను, శైలజ బెంగళూరులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గాను, బాలాజీ విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గాను విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు.

## జేఎన్టీయూకే విద్యార్థులకు 'ఉత్తమ స్టూడెంట్ ప్రాజెక్టు' అవార్డు



ధ్రువపత్రాలను అందజేస్తున్న టీసీఎస్ ఉపాధ్యక్షుడు రాజన్

**జేఎన్టీయూకే, ఏప్రిల్ 2:** జేఎన్టీయూకేలోని యూసీఈకే విభాగం విద్యార్థులు చేపట్టిన 'అనాలిస్ ఆఫ్ లాగ్ డేటా యూజింగ్ స్పార్క్ స్ట్రీమింగ్ ఇన్ స్కాలా' ప్రాజెక్టు ఉత్తమ స్టూడెంట్ ప్రాజెక్టుగా ఎంపికైనట్లు వర్సిటీ పీఆర్వో సాయిబాబు తెలిపారు. ఈ ప్రాజెక్టును దిగ్విజయంగా నిర్వహించిన విద్యార్థులు విజయ్‌కుమార్, వెంకట సూర్యవివేక్, చంద్రముఖి, ప్రియాంకకు హైదరాబాద్‌లోని టీసీఎస్ కార్యాలయంలో కంపెనీ ఉపాధ్యక్షుడు రాజన్ బంగారు పతకం, నగదు ధ్రువీకరణ పత్రాలను అందజేశారన్నారు. అవార్డులను అందుకున్న విద్యార్థులను ఉపకులపతి ప్రొఫెసర్ వీఎస్ఎస్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రసాదరాజు, ప్లేస్‌మెంట్ అధికారి ఎస్. చంద్రశేఖర్ అభినందిం